శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

అదానీ ఫౌండేషన్ మెగా ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన

- కలెక్టరేట్‌లో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆనంద్

నెల్లూరుకలెక్టరేట్,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో అదానీ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన మె గా ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన లభిం చింది. సోమవారం ఉదయం కార్పొరే ట్ సా మాజిక బాధ్యత (సిఎస్ఆర్)లో భాగంగా అ దానీ ఫౌండేషన్, అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ వారు ఏర్పాటు చేసిన వైద్య శిబిరా న్ని జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రారంభించారు. ప్రతి సోమవారం నెల్లూరు కలెక్టర్ కార్యాల యాన్ని సందర్శిస్తున్న వందలాదిమంది ప్రజలు ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. మెగా ఆరోగ్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందారు. సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించిన వైద్యశిబిరంలో ప్రజలు, కలెక్టరేట్ కార్యాలయ ఉద్యోగులు, జర్నలిస్టులకు అపోలో ఆసుపత్రి వైద్యుల బృందం వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మంచి ఉద్దేశ్యంతో ప్రజల కోసం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించిన అదానీ ఫౌండేషన్‌ను జిల్లా కలెక్టర్ ఆనంద్ అభినందించారు. అదానీ కృష్ణపట్నం పోర్టు సీఈఓ జ్రగదీష్ పటేల్ నాయకత్వంలో, నెల్లూరు జిల్లాలో ప్రజలకు ఆరోగ్య సంరక్షణను అందించేందుకు తీసుకున్న చర్యలను ప్రశంసించారు. కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్, కార్పొరేట్ వ్యవహారాల అధిపతి కె.ఎం. రామ్, హెచ్ ఆర్ అడ్మిన్ అధిపతి అనురాగ్ ద్వివేది, భద్రత పర్యావరణ విభాగ అధిపతి కౌశల్ సింగ్, డాక్టర్ సుహర్షన్ రెడ్డి, రవీంద్ర, అరుణ్, షేక్ షాహుల్ హమీద్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

సత్వర పరిష్కారానికి కృషి

- పరిష్కార వేదికకు మొత్తం 456అర్జీలు
- 3 గంటల వరకు సాగిన పరిష్కార వేదిక

నెల్లూరుకలెక్టరేట్,ఫిబ్రవరి24, ప్రభాతవార్త ప్రజా సమస్యల పరి ష్కార వే దిక కార్యక్రమంలో వచ్చే అర్జీలను నిర్ది ష్ట గడువులోగా సత్వరమే పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికా రులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగ ణం లో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ ఆనంద్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, జడ్పీ సిఇవో విద్యారమ, డ్వామా పీడీ గంగాభవాని, డిపిఒ శ్రీధర్ రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా అర్జీల పరిష్కారం లో అలసత్వానికి తావులేకుండా ,సమ స్యలకు నాణ్యమైన పరిష్కారం చూపి రీ ఓపెన్ కాకుండా పరిష్క రించాలన్నారు. వచ్చిన అర్జీలలో రెవె న్యూ పరమైన అంశాలు అర్జీలు ఎక్కువగా ఉంటున్నాయని, వాటిని పరిష్కరించే దిశగా అధికారులు వ్యక్తి గత శ్రద్ధ పెట్టాలన్నారు. పి జి ఆర్ ఎస్ అర్జీలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినందున అధికారులు సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మొత్తం 456 అర్జీలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 202, పోలీసు శాఖకు 51, మున్సిపల్‌శాఖకు సంబంధించి 33, సర్వే 31, పంచాయతీరాజ్ శాఖ 35 కాగా మిగిలినవి ఇతర విభాగాలకు సంబంధించిన అర్జీలు ఉన్నాయి.

కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు బకాయిలు చెల్లించాలి జిల్లాలోని కోవూరు కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలో 2013 సంవత్సరం నుంచి 2022 ఏప్రిల్ వరకు ప్రభుత్వం నిర్ణయించిన కటాఫ్ డేట్ వరకు కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్, చనిపోయిన కార్మికులకు ఇవ్వాల్సిన అలవెన్స్‌ను చెల్లించాలని కార్మికులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా మూతపడిన 6 షుగర్ ఫ్యాక్టరీల్లో బకాయిలు చెల్లించాలని కేవలం కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు మాత్రమే ఫ్యాక్టరీ కార్మికులకు మాత్రమే బకాయిలు ఇవ్వాల్సి ఉందని, తమకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని వారి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని పునః ప్రారంభించాలి గత ఐదేళ్లుగా చట్టబద్ధమైన భవన కార్మిక సంక్షేమ నిధి క్లెయిములు పెండింగ్ లో ఉన్నాయని, నీతో భవన నిర్మాణ కార్మికులు అనారోగ్యం, అంగ వైకల్యము, మరణములకు సంబంధించిన సంక్షేమ నిధి డబ్బులు అందక చాలా ఇబ్బందులు పడుతు న్నామని, నెల్లూరు జిల్లాలో ఐదు కోట్ల మేర క్లెయిములు చెల్లించాల్సి వుందని, వెంటనే కార్మికుల సంక్షేమ నిధిని పునరుద్ధరించి తమవు ఆదుకోవాలని కార్మికులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్ టి.వర్గీకరణ, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె. పి.పెంచలయ్య వినతి పత్రం అంద జేశారు. పరమేశ్వరీ నగర్‌లో దేవస్తానంకు చెందిన కాళీ భూమిలో దోమలు వ్యాపించకుండా మెరక చేయించాలన్నారు. ఇవే కాకుండా రెవిన్యూ, సర్వే, బి.సి. సంక్షేమం, ఇరిగేషన్, విద్య, వైద్యానికి సంబంధించిన అనేక అర్జీలు ప్రజలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

గంజాయి స్మగ్లర్ అరెస్టు

నెల్లూరు క్రైమ్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తిని ప్రభుత్వ రైల్వే పోలీసులు సోమ వారం అరెస్టు చేశారు. సోమ వారం నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్లో అనుమా నాస్పదంగా తిరుగుతున్న అల్లూరి సీతారా మరాజు మన్యం జిల్లా చింత పల్లి గ్రామానికి చెందిన పూజారి సన్యాసిరావు అనే యువకుడ్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు, అతని వద్ద నుండి 10 కేజీల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి న్యాయ మూర్తి ఎదుట హాజరు పరచగా ఆయన రిమాండ్‌కు ఆదేశించారు.

షేర్‌ట్రేడింగ్ మనీస్కామ్‌లో మోసపోయిన పేదబాధితులకు అండగాఉంటా..!ఎమ్మెల్యే

కావలి, ఫిబ్రవరి24 ప్రభాతవార్త కావలి మున్సిపాలిటి పరిధిలోని ముసునూరు మర్రిచెట్టు గిరిజనసంఘం కాలనీలో వెలసిన షేర్‌ట్రేడింగ్ మనీస్కామ్‌లో మోసపోయిన పేద బాధితులకు అండగాఉంటూ వారిని ఆదుకుంటానని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. పేదలు మోసపోతున్నారని తెలుసుకుని పసిగట్టి ఆ మోసగాడు మహ బూబ్ సుభానిని పట్టించానని ఎమ్మెల్యే దగుమాటి సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదలు మరింతగా మోసపోకుండా మనీ స్కామ్‌కు అడ్డుకట్టవేసి రికవరికోసం కృషిచేస్తున్నానన్నారు. అయితే కంచే చేనుమేసిన చందాన రక్షిం చాల్సిన పోలీసులు ఎక్కువమంది ఈ మనీస్కామ్‌లో పెట్టుబడిదారులు కావడం అత్యంత బాధాకరం, దారుణమన్నారు. నష్టపోయిన పేద బాధితులకు తిరిగివారికి చెల్లించేలా కంకణం కట్టుకున్నానన్నారు. పోలీసులే పెట్టుబడులు పెట్టారుకదా ఇకమనకేంటి ఇబ్బంది అంటూ ఎంతోమంది నిరుపేదలు పెట్టుబడు లుపెట్టి మోసపోయారన్నారు. ధనవంతులను చేస్తామని ఆశపెట్టి దాదాపు 98కోట్లరూపాయల పై చిలుకు దోచుకున్నారని మరో నాలుగునెలల్లో 450కోట్ల రూపాయలతో ఉడాయించాలని షేర్‌ట్రేడింగ్ మనీస్కామ్ మహబూబ్ సుభాని పథకం రచించారన్నారు. అయితే, అతని ఆటలు సాగకుండా పట్టించడం జరిగింద న్నారు. కొంతమంది కోటిరూపాయలుపెట్టి ఒకటిన్నరకోటిరూపాయలు పైచిలుకు తీసుకువెళ్లారన్నారు. వారినుంచికూడా రికవరి చేస్తామన్నారు. గతంలో అగ్రిగోల్డ్, సిరిగోల్డ్, హిమ్ సంస్థల్లో పెట్టుబడులుపెట్టి ఎంతోమంది మోసపోయారన్నారు. అయితే, సుభాని మనీస్కామ్‌లో నగదుపట్టుకెళ్లినవారిని గుర్తించి వారివద్దనుంచి ముక్కుపిండి వసూలుచేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. నష్టపోయిన నిరుపేదలకు న్యాయం చేస్తానన్నారు. అధికవడ్డీలకు ఆశపడవద్దన్నారు. ఎవ్వరికి అప్పు ఇవ్వవద్దన్నారు. ఉన్న నాలుగురాళ్లు బ్యాంకులోవేసుకుని భద్రం చేసుకోవాలన్నారు. అప్పుకు డబ్బులు ఇస్తే శత్రుత్వాలను కొనితెచ్చుకున్నట్లేఅని ఎమ్మెల్యే దగుమాటి అవగాహన కల్పించారు. కావలి ఎమ్మెల్యే కార్యాలయ ఆవరణంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి నిరుపేద మనీస్కామ్ బాధితులకు భరోసా ఇచ్చారు.

కమిషనర్‌ని కలిసిన వైసిపి కౌన్సిలర్లు

బుచ్చి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : బుచ్చినగర పంచాయితీగా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన డి.బాలకృ ష్ణను వైసిపి పట్టణ కన్వీనర్ షేక్. షాహుల్,కోవూరు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు మోర్లజయంతి, పట్టణ వైసిపి విభాగం అధ్యక్షురాలు షేక్.షకిలా బేగం, కౌన్సిలర్లు కంఠా అనంతమ్మ, బిట్రగుంట ప్రమీలమ్మ, కందుకూరు యానా దిరెడ్డి కలిశారు.కమీషనర్‌కి మర్యాదపూర్వకంగా శాలువా కప్పి ,స్వీట్లు అందజేశారు. నగర అభివృద్ధికి సహకరించాలని కౌన్సిలర్లు కోరారు.

హంసవాహనంపైన శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారు

బుచ్చి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త బుచ్చి రెడ్డిపా ళెంలోని శ్రీ రామకృష్ణానగర్‌లో కొలువైవున్న శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో జరుగు తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారు హంసవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు .భక్తులు పెద్దఎత్తున స్వామి వారిని దర్శించుకు న్నారు.తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఉభయ కర్తలు గా గాదంశెట్టి సుబ్రహ్మణ్యం,భాగ్యలక్ష్మీ,గాదం శెట్టి రమేష్,వరలక్ష్మీ కుటుంబసభ్యులు వ్యవహరిం చారు.కార్యక్రమాలను ఆలయ కమీటి పర్యవేక్షిం చారు.

అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరు

పీఎంఏవై 2.0 హౌసింగ్ డిమాండ్ సర్వేను వేగంగా పూర్తి చేయండి
- ఉపాధి హామీ పనులపై దృష్టి పెట్టాలి
పీఎం సూర్యఘర్ యోజన పథకం పై అవగాహన కల్పించండి
- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆనంద్

నెల్లూరు కలెక్టరేట్,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త జిలా లో ఇల్లులేని నిరుపేదలు ఎవరూ ఉండకూ డదని, అర్హులైన పేదలందరికీ ఇల్లు మంజూరు చేయడమే లక్ష్యంగా పీఎంఏవై 2.0 డిమాండ్ సర్వేను వేగం గా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ సంబం ధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సా యంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో ఉ పాధిహామీ, హౌసింగ్, ఐటీడీఏ, ఆర్డబ్ల్యూఎస్, ఎం ఎస్ఎంఈసర్వే,పిఎం సూర్యఘర్ యోజన పథకం అమలు మొదలైన అంశాలపై సబ్‌కలెక్టరు, ఆర్డీవో లు,మున్సిపల్ కమిషనర్లు,ఎంపిడీవోలు, తహశీ ల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించా రు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇల్లు లేని పేదలు ఎవరూ ఉండ కూడ దని లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎ త్తున ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇళ్లను మంజూరు చేస్తున్నాయని, ఈ గొప్ప అవ కాశాన్ని నిరుపేదలందరూ వినియోగించుకునేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. పీఎం ఏవై డిమాండ్ సర్వేలో ఇల్లు లేని నిరుపేదలందరిని కచ్చితంగా గుర్తించి వారికి ఇల్లు మంజూరు చేయా లని సూచించారు. అలాగే గతంలో ఇల్లు మంజూరై శిథిలావస్థకుచేరి, నివాసయోగ్యం కానీ ఇళ్లను కూ డా గుర్తించి, ఆ వివరాలను హౌసింగ్ డిపార్ట్మెం ట్‌కు అందజేయాలని, వీరందరికీ కూడా నూతన ఇల్లు మంజూరయ్యేలా చర్యలు చేపడతామని చెప్పారు. జిల్లాలో ఉపాధిహామీ పనుల వేగం పెం చాలని, ప్రతిరోజూ లక్ష పనిదినాలు లక్ష్యంగా ఎంపి డీవోలు, ఎపివోలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చాలా మండలాలు ఉపాధి పనుల కల్పనలో ఇంకా వెనుకబడి వున్నాయని, ఉపాధిపనుల్లో నిర్లక్ష్యం ప్రదర్శినస్తున్న అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సిసి రోడ్లు, కెటిల్ పెడ్ల నిర్మాణ పనులను ముమ్మరంగా చేపట్టాలన్నారు. ఆధార్ కార్డులు లేని గిరిజనులకు బర్త్ సర్టిఫికెట్లు ఇప్పించి ఆధార్ కార్డులను మంజూరు చేయాలని, ఈ ప్రక్రి య పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తాసిల్దార్లు ఎంపీ డీవోలకు సూచించారు. పిఎం సూర్యఘర్ యోజన పథకంపై పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రిజిస్ట్రేషన్, వెండర్ సెలక్షన్, సోలార్ ప్యానల్ ఇన్‌స్టాలేషన్, సబ్సిడీ మెడ్కలెన దశలను పక్కాగా అమలు చేయాలన్నారు. పీఎం సూర్యఘర్ యోజన పథకం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న లబ్ధిదారులందరికి కూడా వెంటనే సో లార్ ప్యానల్స్ అమర్చేందుకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయం పరిధిలో ఎంఎస్ఎంఈ సర్వేను పూర్తి చేసేందుకు ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. రీసర్వే,రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలు రీఓపెన్ అవుతున్నాయని, వీటిని రీఓపెన్ కాకుండా సక్రమంగా పరిష్కరించాలని సూచించా రు. మ్యూటేషన్లు, పట్టా సబ్ డివిజన్లు, ఆన్‌లైన్ ఎఫ్‌లైన్ సర్వే మొదలైన రెవెన్యూ దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జడ్పీ సీఈవో విద్యారమ, హౌసింగ్, డ్వామా పిడిలు వేణుగోపాల్, గంగా భవాని, విద్యుత్, ఆర్డబ్ల్యూ ఎస్ ఎస్ఈలు విజయన్, వెంకట రమణ, ఐటీడీఏ పీవో మల్లికార్జున్ రెడ్డి, డిపిఒ శ్రీధర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ ర్యాంకుకై కృషి చేయండి : కమిషనర్ సూర్యతేజ

నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి 24 ,ప్రభాతవార్త:దేశవ్యాప్తంగా ఉన్నత మున్సిపాలిటీల ఎంపికలో భాగంగా స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఉత్తమ ర్యాంకు సాధిం చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కమిషనర్ సూర్యతేజ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వ హించారు. కమిషనర్ సూర్య తేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ అభిప్రాయ సేకరణ కోసం నగరంలో ఓట్ ఫర్ వెబ్, ఓట్ ఫర్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను నగరవ్యాప్తంగా ప్రచారం చేయాలని కమిషనర్ తెలియజేశారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో నిర్దేశించిన 10 ప్రశ్నలకు జవాబులు అందజేసి తమ అభిప్రాయాలను వెలిబుచ్చాలని కమిషనర్ కోరారు. టిడ్కో గృహాలు క్యాన్సిల్ అయిన వారికి వారు చెల్లించిన మొత్తాలను తిరిగి చెల్లించడంతోపాటు, ఆయా గృహాలను నూతన లబ్ధిదారులకు కేటాయించనున్నామని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ప్రజలనుంచి ఎక్కువగా రోడ్ల మరమ్మతు పనులు, నూతన రోడ్ల మంజూరు, నూతనంగా డ్రైను కాలువల నిర్మాణం కోసం విజ్ఞాపనలు అందుకున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. విభాగాల వారీగా ఇంజనీరింగ్ 15, హౌసింగ్ 24, టౌన్ ప్లానింగ్ 11, రెవెన్యూ 2, పబ్లిక్ హెల్త్ 3, అప్కాస్ 1, ఎస్టాబ్లిష్మెంట్ 2, మొత్తం 58 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, డి.సి.పి పద్మజ, మేనేజర్ ఇనాయతుల్లా, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరింటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

టిడ్కోగృహ సముదాయల్లో త్వరితగతిన మౌళికవసతుల కల్పన

-అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు
-రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ వెల్లడి

నెల్లూరు,ఫిబ్రవరి24 ప్రభాతవార్త-విద్య రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టిడ్కో గృహసముదాయల్లో త్వరిత గతిన మౌళిక వసతుల కల్పనకు కృషిచేస్తున్నామని రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని స్థానిక అక్కచెరువుపాడులోని టిడ్కో గృహాలను ఆయన పరిశీలించి లబ్ధిదారులతో పాట్లాడి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతు ఈ ప్రాంతంలో వీధిలైట్లు, మంచినీరు, తదితర సౌకర్యాలను వెంటనే ఏర్పాటుచేయ్యాలని అధికారులను ఆదేశించారు. టిడ్కో గృహాల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, దీనిని నివారించేందుకు అటువంటి కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని, పోలీసు అవుట్‌పోస్టును సైతం ఈ ప్రాంతంలో ఏర్పాటుచేయటం జరుగుతుందన్నారు. అలాగే బస్సు సౌక ర్యం, రేషన్ షాపు ఏర్పాటు వంటి అంశాలను ఉన్నతాధికారులతో చర్చింది వీలైనంత త్వరగా పరిష్క రిస్తామని హామీ ఇచ్చారు. ఇంకా ఏదైనా సమస్యలు ఉంటే స్థానికంగాఉండే తమ పార్టీ నేతలకు తెలపా లన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నూనెమల్లి ఖార్జునయాదవ్, రాష్ట్ర నాయకులు సుంద రరామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, నాయకులు సుధామాధవ్, కృష్ణారెడ్డి, కార్యాలయ ఇన్‌చార్జ్ జమీర్, పవన్‌యాదవ్, గుర్రం కిషోర్‌బాబు, ప్రశాంత్‌గౌడ్, వెంకీ, యాసిన్, పాల్గొన్నారు.

యూజ్ అండ్ త్రో ప్లాస్టిక్‌కు స్వస్తి చెప్పండి

- రీ సైక్లింగ్ ప్రాసెస్ విధానం పై ప్రజలకు అవగాహన కల్పించండి
- జిల్లా కలెక్టర్ ఒ. నంద్ సంబంధిత అధికారులకు సూచన

నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం లో స్వచ్ఛాంధ్ర గురించి వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ప్రతి మూడో శనివారం ఒకరోజు నిర్వహించే కార్యక్రమం కాదని, నిరంతరం జరిగే ప్రక్రియ అని అన్నారు. శాఖాపరంగా ప్రతిరోజూ అనేక మంది ప్రజల్ని కలుస్తుంటారని, అటువంటి సందర్భాల్లో స్వచ్ఛాంధ్ర గురించి అవగాహన కలిగించాలన్నారు. ప్రతి నెలా ఓ ప్రత్యేకమైన థీమ్ తో జరిగే స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల పై అందరినీ జాగృతం చేయాలన్నారు. యూజ్ అండ్ త్రో ప్లాస్టిక్ కు స్వస్తి చెప్పి, రీ సైక్లింగ్ ప్రాసెస్ విధానం పై ప్రజలను ప్రోత్సహించాలన్నారు. పునర్వినియోగపరచలేని వ్యర్థాలను వేరు చేసి, పునర్వినియోగానికి సిద్ధం చేసే ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దీని ద్వారా సంపద ఉత్పత్తి జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలోని పాఠశాలల్లో వ్యర్థాలను విభజించే ప్రక్రియపై అవగాహన తరగతులు నిర్వహించాలన్నారు. ఇందు కోసం ఐటీసీ వారి సహకారంతో పాఠశాలల్లో డెమో ఇప్పిస్తే పిల్లల మనసుల్లో నిలిచిపోతుందన్నారు. ఈ ప్రక్రియ జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలలో జరిగే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఇంజనీరింగ్ శాఖల్లో రీ సైక్లింగ్ తో చేసిన సెంట్రింగ్ మెటీరియల్ వాడే విధంగా కాంట్రాక్టర్లను ప్రోత్సహించాలన్నారు. అలాగే ప్లాస్టిక్ ఉత్పత్తుల వ్యర్థాలతో బీటీ రోడ్లను కనీసం 100 మీటర్లు వేసి, అక్కడ ప్రత్యేక డిస్పోజ్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా మిగిలిన అన్ని శాఖలు కూడా తమ తమ విధుల్లో భాగంగా గ్రామ సభలు నిర్వహించినప్పుడు లేదా పొలంబడి కార్యక్రమాలు చేపట్టినప్పుడు స్వచ్ఛ ఆంధ్ర గురించి ప్రత్యేకంగా చర్చించి ప్రజా బాహుళ్యంలోకి చొచ్చుకు పోయేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శాఖ వినూత్నంగా ఆలోచించి వ్యర్థాల పునర్వినియోగానికి సిద్ధం చేసే ప్రణాళికలు రచించి, సంబంధిత నివేదికను ఆర్ డబ్ల్యూ ఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్‌కు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ వెంకటరమణ డిపివో శ్రీధర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్లో॥ శ్రీ మద్దక్షిణ కైలాస స్థితం
జ్ఞానాంబికా పతిం॥
భరద్వాజ ముభారాద్యం
భక్తిగమ్యం భజామ్యహం॥
ఆహ్వానము
జ్ఞాన ప్రదాం జ్ఞానంవల్లీం
జ్ఞానవిద్యా వినోదినీమ్!
జ్ఞానాంబికాం హృదిధ్యాయేత్
అజ్ఞానాంధ ప్రదీపికాం॥
శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానము
శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా, ఆం.ప్ర. ఫోన్ : 08578-222240
మహాశిరాత్రి బ్రహ్మోత్సవములు
తేది : 21-02-2025 నుండి 06-03-2025 వరకు
21-02-2025 శుక్రవారం
శ్రీ కన్నప్ప ధ్వజారోహణం
సాయంత్రం 4.00 గం॥లకు
26-02-2025 బుధవారం
మహాశివరాత్రి - నంది సేవ
రాత్రి 9.30 గం॥లకు
27-02-2025 గురువారం
రథోత్సవము
ఉ॥ 11.00 గం.లకు
మూగజీవులకు ముక్తిని ప్రసాదించిన దివ్యక్షేత్రం
కైలాసవాసీ భగవాన్ శ్రీకాళహస్తీశ్వర-శివః
కరోతు నిత్యకళ్యాణం కరుణా వరుణాలయః
రాహుకేతు నిలయం - శ్రీకాళహస్తీశ్వరాలయం!
04-03-2025 మంగళవారం
పల్లకీ సేవ
రాత్రి 8.00 గం.లకు
27-02-2025 గురువారము
తెప్పోత్సవము
రాత్రి 8.00 గం.లకు
28-02-2025 శుక్రవారం రాత్రి
01-03-2025 ఉదయాత్పూర్వం
3.00 గం.లకు
కళ్యాణోత్సవము
02-03-2025
గిరిప్రదక్షిణ
ఉ॥ 8.00 గం.లకు
అందరూ ఆహ్వానితులే
ముఖ్య అతిథులు
గౌ॥ శ్రీ ఆనం రామనారాయణరెడ్డి
ఆం.ప్ర దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రివర్యులు
గౌ॥ శ్రీ అనగాని సత్యప్రసాద్
ఆం.ప్ర రెవెన్యూశాఖామంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రివర్యులు
గౌ॥ శ్రీ వి.వినయ్ చంద్, ఐఏఎస్., గారు
ప్రిన్సిపల్ సెక్రటరీ,రెవెన్యూ (ఎండోమెంట్)శాఖ
గౌ॥ శ్రీ ఎం.గురుమూర్తి
తిరుపతి పార్లమెంట్ సభ్యులు
గౌ॥ శ్రీ కె.రామచంద్ర మోహన్
కమిషనరు, దేవాదాయ ధర్మాదాయశాఖ
గౌ॥ శ్రీ కంచర్ల శ్రీకాంత్
ప్రభుత్వ విప్ - శాసనమండలి సభ్యులు
గౌ॥

ఇనమడుగు రహదారి సర్వే

కోవూరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : మండలం ఇనమడుగు గ్రామం నుంచి జాతీయ రహదారికి వెళ్లే ప్రాంతాన్ని సోమవారం సర్వే కార్యక్రమాన్ని చేఎట్టారు ఇందులో ఎంతవరకు ప్రభుత్వానికి సంబంధించిన భూమి ఉంది అనే విషయాలను సర్వే బృందం నిశిత పరిశీలన చేపట్టారు ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జిట్టి రాజగోపాల్‌రెడ్డి జొన్నవాడ దేవస్థానం మాజీ ధర్మకర్త బాల రవి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు ఎం సుధాకర్‌లు ఉన్నారు

బీమా పథకాలపై పొదుపు సభ్యులు మరింత అవగాహన పెంచుకోవాలి

కోవూరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుంటున్న పొదుపు గ్రూపు సభ్యులు బీమా పథకాలపై మరింత అవగాహన చేసుకో వాల్సిన అవసరం ఉందని ఏపీఎం సుబ్బరాజు అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం కోవూరు మండలంలోని 33 సంఘ బంధ అధ్యక్షులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎంజే జేబీవై పథకం కింద ఇంకా మండలంలో 20286 మంది పొదుపు మహిళలు ఈ ఆర్థిక సంవత్సరానికి రెన్యూవల్ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా పీఎంఎ స్‌బీవై పథకం కింద 21392 మంది ఈ ఆర్థిక సంవత్సరంలో రెన్యూవల్ చేసుకోవాల్సిన అవసరం ఉంద న్నారు. ఈ పథకంలో చేరితే ప్రమాదంలో చనిపోతే వారికి మరింత బీమా సౌకర్యం వస్తుందని, సాధా రణంగా మరణించినా కూడా బీమా సౌకర్యం వస్తుందన్నారు. అదేవిధంగా పొదుపు మహిళలను లక్ష్యాధి కారులుగా చేయాలనే ప్రభుత్వ సూచనల మేరకు పొదుపు గ్రూపుల్లో ఉత్సాహంగా ఉన్న సభ్యులను గుర్తించి ప్రస్తుతం మార్కెట్‌లో డిమాండ్ ఉన్న రంగాలపై వారు దృష్టి సారించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా స్త్రీనిధి, ఉన్నతి సీఐఎఫ్ రుణాలను క్రమం తప్పకుండా చెల్లించి రికార్డు, రిజిస్టర్ల నిర్వహణ పారదర్శకంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర అధ్యక్షురాలు రమ్య, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు రాజశేఖర్, చైతన్య, రాము, శోభ, తదితరులు ఉన్నారు.

మోటార్ సైకిల్ ఢీ గొర్రెల కాపరి మృతి

కోవూరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త గొర్రెలు కాచుకుంటూ జీవనం సాగించే ఓ కుటుంబంలో ఆదివారం రాత్రి జరిగిన ఓ రోడ్డు ప్రమాదం ఆ కుటుంబాన్ని తీరని విషాదంలో నింపింది కోవూరు మండలం వేగురు గ్రామానికి చెందిన గందల్ల సీనయ్య(59) గొర్రెలు మేపుకుంటూ జీవనం సాగిస్తుండేవాడు ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి గొర్రెలు తీసుకుని ఇంటికి వస్తున్న సమయంలో మోడీ గుంట గ్రామం నుంచివేగంగా వస్తున్న మోటార్ సైకిల్ సీనయ్యను ఢీకొంది.ఈ సంఘటనలో తీవ్ర గా యాల పాలై అనంతరం చికిత్స పొందుతూ మృతిచెందాడు ఈ మేరకు సమాచారం తెలుసుకున్న ట్రైన్ డిఎస్పి శివప్రియ కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ సంఘటన స్థలానికి వెళ్లి ప్రమాదం జరిగిన స్థలాన్ని నిశి తంగా పరిశీలించారు.ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఈ సందర్భంగా ఎస్సై తెలిపారు

నిప్పు అంటుకొని పూరిల్లుదగ్ధం



కోవూరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త కోవూరు మండలం ఇనుమడు గ్రామపంచాయతీ జమ్మిపాలెం గ్రామంలో ఆదివారం రాత్రి నిప్పు అంటుకొని తాళ్లపాక శ్రీనివాసులు కు చెందిన పూరిల్లు దగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది ఈ మేరకు సంఘటనా స్థలాన్ని గ్రామ రెవెన్యూ అధికారి హరి వెళ్లి స్వయంగా పరిశీలించి బాధితులకు తమ వంతుగా స్వాంతన కలిగించారు .ఈ ప్రమాదంలో ఇంట్లో ఉండే బీరువాటీవీ ఇతర నగదు వస్తువులు పూర్తిగా అగ్నికి కాలిపోయాయి ఈ మేరకు జరిగిన సమాచారాన్ని కోవూరు తహసిల్దార్ నిర్మలానంద బాబా దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు ఆయన ఆదేశాల మేరకు బాధితులకు బియ్యం చక్కెరను పంపిణీ చేశారు

కంటి అద్దాలను సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఇటీవల కంటి పరీక్షలు నిర్వచించి వారికి జిల్లా అందత్వ నివారణ సంస్థ ద్వారా ఇస్తున్న కంటి అద్దాలను విద్యార్థులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి వెంకటేశ్వర్లునాయుడు తెలిపారు. కోవూరు మండలం పాటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆప్తమాలిక్ అసిస్టెంట్ లక్ష్మీ ప్రసన్న ఎంతో ఓర్పుతో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి వారికి కంటి అ ద్దాల పంపిణీ చేశాలా చొరవ తీసుకోవడం పట్ల ఆమెను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వెంకట రమణయ్య ఎ ఎల్ హెచ్ పి రాజేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు

కేంద్ర పార్టీ కార్యాలయంలో ఏపీ ఈఎంసీఎల్ చైర్మన్ దినేష్ రెడ్డి

కోవూరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త మంగళగిరిలోనే కేంద్ర త్రివేణి పార్టీ కార్యాలయంలో సోమవారం ప్రజావేదిక కార్యక్రమంలో భాగంగా 10 నుంచి వచ్చిన అర్జీలను ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన అర్జీల్ల సమస్యలను పూర్తిగా తెలుసుకొని వాటికి సంబంధించిన వివిధ శాఖల అధికారుల తో అక్కడి నుంచే ఫోన్లో మాట్లాడారు వచ్చిన అర్జీలను నిశితంగా పరిశీలించి సాధ్యమైనంత త్వరలో బాధితులకు వారిని పరిష్కరించేలా తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు హిం దూపురం మాజీ పార్లమెంట్ సభ్యుడు నిమ్మల కిష్టప్ప కూడా ఉన్నారు.

విపిఆర్ ఫౌండేషన్ మినీ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త కోవూరులోని మండల పరి షత్ సమావేశ మందిరంలో 25వతేదీ మంగళవారం విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినీ జా బ్ మేళా.నిర్వహిస్తున్నట్లు ఎంపీ డీవో శ్రీహరి రెడ్డి తెలిపారు. ఈ మేరకుసోమవారం కార్యాలయం ఆయనమాట్లాడుతూ ఈ జాబ్ మే ళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతీ యువకులు తమకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలతో తప్పక హా జరు కావాలన్నారు ఇటువంటి మంచి అవకాశాన్ని వారు పుత్తి స్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఇతర వివరాల కొరకు9063744225 అనే నెంబర్ను సంప్రదించాలన్నారు

వెలుగు ఇబ్బంది ఈసీ సమావేశం

ఉదయగిరి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త మండల కేంద్రమైన ఉదయగిరి పట్టణంలోని శ్రీ శక్తి భవనంలో సోమవారం వెలుగు సిబ్బంది తో ఈసీ సమావేశాన్ని సోమవాం ఏపీఎం మ హమ్మద్ ఖాజా రహంతుల్లా నిర్వహించారు. ఎంపీడీఓ అప్పాజీ పాల్గొని మాట్లాడుతూ పొదుపు సంఘా సభ్యులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాల న్నారు. సీసీలు సంఘ బంధాలు అధ్యక్షులు వీఓఏలు రుణాల వసూళ్లపై దృష్టి పెట్టాలన్నారు. మార్చి నెల దగ్గర పడుతున్నందున రుణాల వసూళ్లను నూరుశాతం పూర్తి చేయాలన్నారు. అర్హత కలిగిన గ్రూపులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఓ కరిముల్లా, సీసీలు, సీవో, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సామూహిక సత్యనారాయణ వ్రత పూజలు

మనుబోలు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త మనుబోలు విష్ణుదేవాలయంలో మాఘశుద్ధ బహుళ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు హనుమాచార్యులు శ్రీదేవి,భూదేవి సమేత చెన్నకేశవస్వామి మూల విరాట్‌లకు సుప్రభాత సేవ ,తోమాల సేవ పంచామృతాభిషేకాలను వేదమంత్రోచ్చరణ నడుమ అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఉమా,రమా సమేత శ్రీ సత్యనారాయణ స్వామి వార్లను ప్రత్యేకంగా అలంకరించి కొలువు తీర్చారు అనంతరం అర్చకులు వెంకటసాయి పవన్‌కుమార్ హనుమాచార్యులు దంపతులకు సంకల్ప దీక్ష చేయించి సాంప్రదాయబద్ధంగా శాస్త్రోక్తంగా వేద మంత్రలతో గణపతి పూజ నవగ్రహ పూజలు నిర్వహించి అనంతరం సత్యనారాయణ వ్రతంకు సంబందించి పురాణ కథలను చదివి వాటి భావాన్ని వివరించారు. సుమారు 50 మంది దంపతులు మహిళలు వ్రత పూజల్లో పాల్గొన్నారు. మధ్యహ్నం భక్తులకు పెనుగొండ్ల సుధాకర్ శాంతి దంపతులు అన్నదాన ప్రసాదాల కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకొని టెంకాయకొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

అంగన్‌వాడిపిల్లలు, తల్లుల పోషణ, రక్షణ చేపట్టాలి

కావలి, ఫిబ్రవరి24 ప్రభాతవార్త అంగన్‌వాడిపిల్లలు, తల్లులపోషణ, రక్షణా బాధ్యతలను అంగన్‌వాడి టీచర్లు చిత్తశుద్ధితో చేపట్టాలని కావలి ఎంపీడీవో శ్రీదేవి తెలిపారు. కావలి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అంగన్‌వాడి టీచర్ల 5వరోజు శిక్షణ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాఠశాల సంసిద్ధతామేళాను సోమవారం ఆమె ప్రారంభించారు. అంగన్‌వాడి టీచర్లు తయారుచేసిన వివిధ రకాల టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్, స్టాల్స్‌ను సందర్శించి వారి ప్రెజెంటేషన్‌ను ఆమె మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అంగన్‌వాడిపిల్లల సంపూర్ణ అభివృద్ధిలో భాగమైన శారీరకఅభివృద్ధి, మేధాభివృద్ధి, సృజనాత్మకత, భాషాభివృద్ధిలపై దృష్టిసారించాలని వారి సర్వతోముఖాభివృద్ధికి దోహదపడాలని, సమాజంలో విద్యార్థులను ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దాలని ఆమె పిలుపునిచ్చారు. మండలవిద్యాశాఖ అధికారులు గోవిందయ్య, వెంకటసుబ్బయ్య,జిల్లా రీసోర్స్ పర్సన్ ఎ.మధుసూధన్‌రావు, బి.మధుసూధన్‌రావు, సుహాసిని, కావలి రూరల్ మండలానికి చెందిన అంగన్‌వాడిటీచర్లు పాల్గొన్నారు.

5వ రోజు అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ

కొడవలూరు(విడవలూరు), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: ఐసిడిఎస్ కోవూరు ప్రాజెక్ట్ సిడిపిఓ ఆదేశాల మేరకు గత ఐదు రోజుల నుండి అంగన్వాడి కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని కొడవలూరు, విడవలూరు, యలాయపాలెం సెక్టార్లకు సూపర్వైజర్లు ఎస్. నిర్మల, నాగభూషణమ్మ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాషాభివృద్ధి, శారీరక అభివృద్ధి, మేధాభివృద్ధి, సృజనాత్మక అభివృద్ధి, సామాజిక బావోద్వేగాభివృద్ధిలపై టీఎల్ఎంను ప్రదర్శించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ అంకయ్య, చంద్రశేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలి

కావలి, ఫిబ్రవరి24 ప్రభాతవార్త మున్సిపల్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని సిఐటియు నేతలు, మున్సిపల్ కార్మికులు ధర్నాచేపట్టారు. సిఐటియు రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పిలుపుమేరకు సోమవారం కావలి మున్సిపల్ కార్యాలయంవద్ద నిరసన నినాదాలతో కూడిన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సంఘం గౌరవఅధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ రద్దుచేసి మున్సిపల్ కార్మికులను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించాలని చూడడం దారుణమన్నారు. మున్సిపల్ ఉద్యోగ కార్మికుల వేతనాల చెల్లింపుల పనులను, అప్పగింత నిర్వహణ, సాంఘీక భద్రత మున్సిపల్‌శాఖకే పూర్తిబాధ్యత ఉందన్నారు. ప్రైవేటుకంపెని ఏజెన్సీలకు అప్పచెప్పవద్దన్నారు. జనాభాప్రాతిపదికన కార్మికులను పెంచాలన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులందరిని పర్మినెంట్ చేసేంతవరకు దశలవారీ పోరాటాలు కొనసాగుతాయని హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, నాయకులు జి.మధుసూధన్‌రావు, యూనియన్ నాయకులు తురక శీనయ్య, కె.బాబు, బిడదల మహేష్, క్రాంతికుమార్, జి.శీనయ్య, త్రిమూర్తులు, ఒంగోలు రమేష్, పాముల శీనయ్య, మహిళానాయకులు రాజ్యలక్ష్మి, జ్యోతి, పరసు చిన్నమ్మ, అనిత, రాజేశ్వరి, నారాయణమ్మ, తదితర కార్మికులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో స్కానింగ్ కేంద్రాలు తనిఖీ

ఉదయగిరి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త మండల కేంద్రమైన ఉదయగిరిలోని సోమవారం జిల్లా క్షయ, లెప్రసీ ఎయిడ్స్ నివారణ అధికారి, ఆత్మకూరు ఫోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్‌కే ఖాదర్ వలి ఉదయగిరి ప్రైవేటు, ప్రభుత్వ స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్కానింగ్ నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని తెలియజేశారు. స్కానింగ్ సెంటర్ గదిలో ఎటవంటి దేవుని ఫొటోలు దేవతల ఫొటోలు పెట్టరాదని తెలియజేశారు. లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, ప్లెక్సీని ప్రతి స్కానింగ్ సెంటర్ వద్ద ఉంచాలని తెలియజేశారు. గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి లెప్రసీ పేషెంట్ తీసుకుంటున్నటువంటి చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమెకు తీసుకోవాల్సిన జాగ్రత్త గురించి అవగాహన కల్పించారు. ఉదయగిరిలోని గండిపాలెం వ్యాధి నిరోధక టీకాల గదిలోని ఐఎల్ఆర్, డీప్ ఫ్రీజ్‌ను పరిశీలించి టీకాలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. బీసీజీ టీకాలు అర్హులైన వారికి అందించాలని తెలియజేశారు. గండిపాలెం పీహెచ్‌సీ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉదయగిరి సామాజిక కేంద్రంలో ఐసీటీసీ, క్షయ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఎం. శివకల్పన, హెల్త్ ఎడ్యుకేటర్ కలసపాటి వెంకట సుబ్బయ్య, సీహెచ్‌సీ వైద్యాధికారి, ప్రశాంతి, బి.వెంకటేశ్వర్లు, మురళి, నవాజ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచిన ఉలవపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

ఉలవపాడు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త నెల్లూరు జిల్లావైద్య ఆరోగ్య శాఖ వారు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వారి వారి పనితీరును బట్టి గ్రేడ్‌లు ప్రకటించడం జరిగింది. దీనిలో కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జిల్లాలో మొదటి స్థానం అన్ని విభాగాలు ఓపీ, ఐపీ, డెలివరీ, ల్యాబ్ టెస్టులు, ఇలా సిబ్బంది అందరూ కష్టపడి పని చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మొదటి స్థానం తీసుకొని రావడంలో వైద్యాధికారులు, సిబ్బంది అందరూ కూడా వారి వారి నిర్ధేశించిన కార్యక్రమాలు సంపూర్ణంగా చేసినందుకు కరేడు వైద్యాధికారి డాక్టర్ కే.శ్రీనివాసరావు అలాగే డాక్టర్ టి.రమ్యజ్యోతి సిబ్బంది అందరికి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఆకాంక్షించారు. కరేడు ఆరోగ్య కేంద్రం అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఆకాంక్షించారు. కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఓపీ పెరగడానికి కరేడు గ్రామ ప్రజల సహకారాన్ని కూడా అభినందించడం జరిగింది. సిబ్బంది అందరూ కూడా ఇదే రకంగా కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేసే సిబ్బంది అందరూ వారికి ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మొదటి స్థానంలోనే ఉంచాలని వైద్యాధికారి సూచించారు.

శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు

ఆలయ నిర్వాహకులు జాల సుబ్రహ్మణ్యం

కావలి, ఫిబ్రవరి24 ప్రభాతవార్త కావలి పట్టణంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో వేంచేసిఉన్న శ్రీ ఉమాదేవిసహిత ఉమామహేశ్వరస్వామివారికి శివరాత్రి మహోత్సవాలు జరుగుతాయని ఆలయ నిర్వాహకులు మాజీ కౌన్సిలర్ నేరెళ్ల జ్వాల సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ నెల 25వ తేదీనుంచి 27వ తేదీవరకు 3రోజులపాటు వేడుకలు జరుగుతాయని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు మహన్యాసపూర్వక ఏకాదశరుద్రాభిషేకాలు, రాత్రి 8 గంటలకు సహస్రనామార్చన, కర్పూరహారతి, తీర్థప్రసాద వినియోగాలు జరుగుతాయని తెలిపారు. భక్తులు ఈ మూడు రోజులపాటు పాల్గొని ఉమాదేవిసహిత ఉమామహేశ్వరస్వామి కృపకు పాత్రులుకావాలని కోరారు.

నెల్లూరు ఆర్డిఓ కార్యాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోండి

నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఇందుకురిపేట మండలం కొత్తూరు పంచాయతీ పాములవారిపాలెం గ్రామ రైతులు జాయింట్ కలెక్టర్‌కు వెళితే మంత్రం అందజేశారు. నెల్లూరు ఆర్డిఓ కార్యాలయంలో సిబ్బంది తమకు అన్యాయం చేశారని గ్రామ ప్రజలు జెసికి విన్నపించుకున్నారు. వివరాలొ వెళితే తమ్మారెడ్డి మాధవయ్య, మల్లికార్జున, ఆదిశేషయ్య, రమేష్,రమణయ్య, అనే రైతులకు సంబంధించిన కులావబల్ల బాట కలిగి ఉండగా రిసర్వ్‌లో అక్రమంలో గురి అయిన ఆక్రమించిన వీరయ్య తన పొలాలకు బాట లేకుండా కంచనాటి వేశారని ఈ విషయమై మండల తాసిల్దారు ఆర్డీవోలకు ఫిర్యాదు చేయగా అధికారులు పరిశీలించే రెవెన్యూ కోర్టుకు నోటీసులు పంపించడం జరిగింది. దానికి సంబంధించి మొదటిసారి విచారణ చేయుటకు ఆర్డీవో కార్యాలయంకు పిలవగా ఆక్రమించిన న మీరయ్య మొదటి విచారణకు హాజరు కాలేదు రెండోసారి విచారణకు నోటీసులు పంపించటగా నెల్లూరు ఆర్డీవో సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ తమకు ఇచ్చే నోటీసుల్లో ఫోర్జరీ చేసి విచారణకు హాజరయ్యే తేదీ, నెల మార్చివేసి తమకు ఇచ్చారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన నోటీసుల్లో ఒకరికి 11-2-2025 ఇవ్వగా మాకు మాత్రం 11-3-2025 ఇచ్చారని విచారణకు హాజరుకాకుండా చేశారని సదరు రైతు తమకు అన్యాయం చేసిన నెల్లూరు ఆర్డిఓ ఆఫీస్ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ పై విచారణ జరిపి అతని పై చర్యలు తీసోని తమకు న్యాయం చెయాలి అంటూ జాయింట్ కలెక్టర్‌కు విన్నపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున ఆదిశేషయ్య, రమేష్, రమణయ్య, సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని, విద్యార్థులు ప్రశ్నించేతత్వాన్ని పెంపొందించుకోవాలి

కావలి, ఫిబ్రవరి24 ప్రభాతవార్త విద్యార్థిని, విద్యార్థులు ప్రశ్నించేతత్వాన్ని, శాస్త్రీయ ఆలోచనావిధానాన్ని పెంపొందించుకోవడానికి గత 4 రోజులుగా సైన్సు పోటీలు నిర్వహించడం జరిగిందని కావలి మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ భవనంలో జెవివి అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థిని, విద్యార్థులు ప్రతి విషయాన్ని శాస్త్రీయ ధృక్పథంతో ఆలోచిస్తూ మూఢనమ్మకాలను విడనాడి భావి సమాజాన్ని ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఎస్.రామకృష్ణ, ఆకుల రమణయ్య, ఎస్‌కె.జిలానిబాష, ఎస్.సత్యనారాయణలు క్విజ్‌మాస్టర్లుగా వ్యవహరించడం పట్ల ఆయన అభినందించారు. జూనియర్ విభాగంనుండి 17 స్కూల్స్‌కు సంబంధించి 51 మంది విద్యార్థులు, సీనియర్ విభాగానికి సంబంధించి 19 పాఠశాలలకు గాను 57 మంది విద్యార్థులు సైన్సుక్విజ్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, ప్రధానకార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, ఉపాధ్యక్షులు కందికట్టు నారాయణ, ఎస్‌కె.ఖాదర్‌బాష, సంయుక్త కార్యదర్శి చాకలికొండ శారద, కె.జాన్, పెన్షనర్స్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి మొగల్ సిరాజ్‌బేగ్, మండవ వెంకటరమణయ్య, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

356 మంది బిసి, కాపు లబ్దిదారుల ధృవీకరణ పత్రాలు తనిఖి

కావలి, ఫిబ్రవరి24 ప్రభాతవార్త కావలి రూరల్ మండలపరిషత్ కార్యాలయపరిధిలో బిసి,కాపుకార్పొరేషన్ల లబ్దిదారుల దరఖాస్తు, ధృవీకరణ పత్రాలను సోమవారం తనిఖీచేయడం జరిగింది. ఈ సందర్భంగా కావలి ఎంపీడీవో శ్రీదేవి మాట్లాడారు. బిసి, కాపు కార్పొరేషన్ల రుణాలకోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మండలపరిధిలో 10 బ్యాంకులకు సంబంధించిన అధికారులు పాల్గొని 356 మంది లబ్దిదారుల దరఖాస్తులను, ధృవీకరణ పత్రాలను తనిఖీచేయడం జరిగిందన్నారు.వీరిలో అర్హతఉన్నవారికిబ్యాంకుల సహకారంతో రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

ఠాగూర్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్లో 30వ వార్షికోత్సవ వేడుకలు

అనుమసముద్రంపేట,ఫిబ్రవరి24,ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని ఠాగూర్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్లో 30వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగానిర్వహించారు. పాఠశాలను స్థాపించి 30సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈవార్షికోత్సవంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు వివిధరకాల పాటలకు నృత్యప్రదర్శన చేశారు. పౌరాణిక పాత్రలైన దుర్యోధనుడు, అల్లూరి సీతారామ రాజు ఏకపాత్రాభినయాలు చేశారు. పాఠశాల చరిత్రను బుర్రకథ రూపంలో విద్యార్థులు ప్రదర్శించారు. చిన్నపిల్లలు వివిధరకాల రైమ్స్ పాటలతో నృత్య ప్రదర్శన చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, అపుస్మ స్టేట్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ నేతాజీ సుబ్బారెడ్డి, సాంబశి చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వర్‌రెడ్డి, ఆత్మకూరు ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి,స్టేట్ ఇసి మెంబర్ జి.ప్రభాకర్, నెల్లూరు జిల్లా సెక్రటరీ ఎస్.రామ్మోహన్‌రెడ్డి, ట్రెజరర్ కృష్ణారావ్, కరస్పాండెంట్ అభిషేక్‌రెడ్డి, ఆత్మకూరు అపస్మా ప్రెసిడెంట్ కోటేశ్వర్‌రెడ్డి, సెక్రటరీ మల్లిఖార్జున నాయుడు, ట్రెజరర్ వెంకటేశ్వర్‌రెడ్డి, మేధాస్కూల్ కరస్పాండెంట్ టి.

ప్రభాతవార్తకు స్పందన

విడవలూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: మండలంలోని పార్లపల్లి పంచాయతీ చౌటపాలెం గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు(నేలపై పడుకున్న...పైకి లేపండి విద్యుత్ సార్లు..) కథనం ప్రభాతవార్తలో సోమవారం ప్రచురించడం జరిగింది. స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ తీగలను సరి చేశారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి ప్రభాత వార్తను అభినందించారు.

25న ఉదయగిరి సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్‌కి అంతరాయం

సీతారామపురం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : ఈనెల 25 వ తేది ఉదయగిరి 132/133 కె.వి. ఏ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తులు కారణంగా సీతారామపురం,మరియు కుర్రపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి మధ్యహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కావునా విద్యుత్ వినియోగదారులు మరియు రైతులు సహకరించాలని ఏఇ శ్రీహరి కోరారు.

నెల్లూరు టౌన్ హాల్లో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నెల్లూరు జిల్లా ముఖ్య కార్యకర్తల సదస్సు
– ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ

నెల్లూరు సిటీ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రం మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని టౌన్ హాల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా మాదిగల పోరాటం చేస్తున్నారన్నారు. తమ పోరాటాల ఫలితంగా సుప్రీం కోర్టులో గత ఆగస్టు 1న ఏ రాష్ట్రాలకు ఆ రాష్ట్రాలు వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు కూడా వచ్చిందన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఎస్సీ వర్గీకరణ పై తీర్పు రాగానే వెంటనే స్పందించి క్యాబినెట్‌లో కూడా పెట్టారని అందుకు తమ ధన్యవాదాలు తెలిపారు. గతంలో తమకు చంద్రబాబు వర్గీకరణ అమలు చేశారని, ఇప్పుడు కూడా ఆయన మాదిగలకు తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ గోపి, కోలగట్ల రమేష్, ఇండ్ల సుధాకర్ మాదిగ, చంటి మాదిగ, మహిళా నేత స్వర్ణక్క, చెరుకూరు సూలమయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని సన్మానిస్తున్న బిజెపి గిరిజన మోర్చా నాయకులు
– ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారికి సన్మానం

నెల్లూరు సిటీ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : నెల్లూరు నగరంలోని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ గా నియమితులైన బి.మల్లికార్జున రెడ్డిని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ గిరిజన మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, బీజేపీ గిరిజన మోర్చ నెల్లూరు జిల్లా అధ్యక్షులు చప్పల్ ప్రసాద్, కార్యదర్శి దాసరి శరవణ,గిరిజన నాయకుడు చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాల లబ్ధి దారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. పై కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర జోనల్ ఇంచార్జ్ ముక్కు రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో అల్లీపురం, వెంకటేశ్వరపురం అక్కచెరువుపాడు, కల్లూరు పల్లి హౌసింగ్ బోర్డ్ తదితర ప్రాంతాల్లో 46 వేలకు పైగా టిడ్కో గృహాలను నిర్మించడం జరిగిందని అయితే గత ప్రభుత్వంలో అనేకమంది లబ్ధిదారులు తమకు కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను తిరిగి వెనకకు ఇచ్చేస్తూ తాము కట్టినటువంటి నగదును తిరిగి ఇవ్వాలని కోరుతూ అనేకసార్లు కార్పొరేషన్ చుట్టూ జిల్లా కలెక్టర్ కార్యాలయం చుట్టూ వందలాదిమంది లబ్ధిదారులు తిరుగుతూ వినతి పత్రాలు సమర్పిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ లబ్ధిదారులను ముప్పతిప్పలు పెడుతున్నారని దానిని తాము చూస్తూ ఊరుకోమని లబ్ధిదారుల పక్షాన నిలబడి వారికి న్యాయం చేసే వరకు ఉద్యమిస్తామన్నారు. అలాగే ఇప్పటికే సింగల్ బెడ్ రూమ్ ప్లాట్‌లను అందరికీ ఇచ్చేమని చెబుతున్నటువంటి అధికారులు వాటిలో ఐదు పర్సెంట్ నివాసాల్లో కూడా ఇప్పటికీ లబ్ధిదారులు నివాసం ఉండకపోవడం ఆశ్చర్యాన్ని కలిగి చేస్తుందని ఉన్న లబ్ధిదారులకు ఎటువంటి కనీస సదుపాయాలు కల్పించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నటువంటి అధికారులు ప్రజా ప్రతినిధులకు ఇది మంచి పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. అయితే టిడ్కో హౌసెస్‌లో వేలాదిగా లబ్ధిదారులు డబల్ బెడ్ రూమ్ ప్లాట్‌లకు అప్లై చేసుకుని ఇప్పటికీ వాటిలో గృహప్రవేశాలు జరగనప్పటికీ బ్యాంకు వారు మాత్రం ఆయా లబ్ధిదారులకు ఈఎంఐలు పంపిస్తూ వేధింపులకు గురి చేయడం ఎంతవరకు సబబు అని ఇటు ఇళ్లలో నివాసం లేకుండానే బ్యాంక్ అధికారులు పంపిస్తున్నటువంటి నోటీసులకు ఏమి సమాధానం చెప్పాలో తెలియని పరిస్థితిలో ఒకవైపు ఉంటే మరోవైపు ఇతర చిన్నచిన్న లోన్స్‌ను పొందాలంటే ఆయా బ్యాంకులకు వెళ్లినప్పుడు సిబిల్ స్కోర్ లేదని సాకు చూపించి లబ్ధిదారులకు ఎటువంటి సహాయ సహకారాలు అందని పరిస్థితి ఏర్పడిందని కావున తక్షణమే జిల్లా కలెక్టర్, కార్పొరేషన్ కమిషనర్, బ్యాంకు అధికారులు, ఎమ్మెల్యేలు, మంత్రులు సమావేశాన్ని ఏర్పాటు చేసి లబ్ధిదారులు పడుతున్నటువంటి కష్టనష్టాలను వెంటనే పరిష్కారం చూపించాలని ఇప్పటికే గృహప్రవేశాలు చేసి ఎటువంటి కనీస వసతులు లేకుండా ఇబ్బందులు పడుతున్నటువంటి లబ్ధిదారులకు కరెంటు, మంచినీటి వసతి, డ్రైనేజీ సదుపాయం గ్రీనరీ అలాగే సచివాలయాలు, స్కూల్స్, పి హెచ్ సి, అంగన్వాడి సెంటర్లను తక్షణమే ఏర్పాటు చేయాలని సిటీ బస్సులు, ఆర్టీసీ బస్సులు తదితర రవాణా సదుపాయాలను సైతం అక్కడికి ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. పై కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

పశు వైద్య అధికారులు ఎక్కడ.? రైతులు ఆవేదన

విడవలూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: మండల కేంద్రంలో వందల సంఖ్యలో పాడిపశువుల రైతులు అప్పులు చేసుకుని పాడి పశువులను కొనుగోలు జీవనోపాధి కోసం చాకిరి చేస్తూ పశువులను పెంచుకుంటున్నారు. అయితే పశువులకు అనారోగ్యం వస్తే అందుబాటులో ఉన్న పశు వైద్యశాలకు వెళతాం, కానీ అక్కడ వైద్యం అందించే అధికారులు ఉండరు. ఈ వైద్యశాలలో పని చేసే సిబ్బందే డాక్టర్‌గా పశువులకు వైద్య సేవలు అందించడం రైతన్నలకు ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇది ఇలా ఉండగా వైద్య అధికారి ఉదయం 11 గంటలకు వైద్యశాలకు వచ్చే సమయం ఆలస్యం, తిరిగి 3 గంటలకు వేగవంతం, మరి ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటారో తెలియడం లేదు. ఇకనైనా సంబంధిత అధికారులు రైతుల బాధను పరిష్కరించి వైద్య అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు ప్రత్యేక అధికారి సుబ్రహ్మణ్యం

విడవలూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: మండలంలోని పార్లపల్లి గ్రామంలో పి ఏ సి ఎస్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రత్యేక అధికారి కట్ట సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి షెడ్యూల్ నమోదు చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఏ వన్ రకం పుట్టి ధాన్యం 19 వేల 750 రూపాయలు చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య, సర్పంచ్ రామిశెట్టి స్వాతి, ఏగురు చంద్రారెడ్డి, సీఈవో రాఘవయ్య, విఏఏ తమిమ్ అహ్మద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఏపియూఎస్ టాలెంట్ టెస్టులో శ్రీ సాయిరాం విద్యార్థుల

నెల్లూరు,ఫిబ్రవరి24 ప్రభాతవార్త–విద్య : మండల స్థాయిలో ఏపియూఎస్ నిర్వహించిన టాలెంట్ టెస్టులో శ్రీ సాయిరాం ఇంగ్లీ ్లషుమీడియం విద్యార్థులు ప్రథమ, ద్వితీయస్థానాలను సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక పాఠశాలలో ప్రతిభ కనపరిచిన చిన్నారులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ రాధారాణి మాట్లాడుతు తమ విద్యార్థులు మండలస్థాయి ప్రతిభా పరీక్షల్లో వై.హర్షవర్ధన్ ప్రథమస్థానం, సిహెచ్.వెంకట వైష్ణవి ద్వితీయ స్థానాన్ని సాధించటం గర్వకారణమన్నారు. ఈ పోటీ పరీక్షలకు 13 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, 7 ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా తమ విద్యార్థులు ఉత్తమంగా నిలిచారని, ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి విశ్వసాయి జూనియర్ కళాశాల అధినేత డాక్టర్ ఎన్.సత్యనారాయన ఉచితంగా ఇంటర్ విద్యను, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థికి ఫీజులో 75శాతం రాయితీని ఇస్తున్నట్టు తెలుపటం హర్షనీయమన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన విద్యార్థులు బాగా చదవి మంచి ర్యాంకులు సాధించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ఎస్ పరీక్ష హాల్ టికెట్లు విడుదల : ప్రిన్సిపాల్ విష్ణు ప్రియ

కొడవలూరు(విడవలూరు), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: రాష్ట్రం ఇంగ్లీష్ మీడియంలో సిలబస్ తో 2025 26 విద్యా సంవత్సరానికి నిర్వహించబడుతున్న 28 ఏకవల్య మోడల్ గురుకుల విద్యాలయాలలో ఆరవ తరగతి పరీక్ష ప్రవేశానికి నోటిఫికేషన్ రావడం అందరికీ తెలిసిందే అని ఏకవల్య ప్రిన్సిపాల్ విష్ణు ప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతి పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 22వ తేదీ నుండి హాల్ టికెట్స్ జారీ చేయడం జరుగుతుంది. దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఇది గమనించి వారి పిల్లల హాల్ టికెట్స్ నెట్ సెంటర్‌కి వెళ్లి టికెట్స్ పొందాలి తదుపరి మార్చి రెండో తేదీ పరీక్ష కేంద్రాలకు హాల్ టికెట్స్ ను తీసుకుని వెళ్లాలని తెలియజేశారు.

పట్టా స్థలాలకు దారి చూపించండి సార్

విడవలూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : మండలం వావిళ్ళ గ్రామంలో నివాసముంటున్న నిరుపేద కుటుంబాలకు ఉప్పలపాడు కాలనీ వద్ద గత ప్రభుత్వంలో 48 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేసి పట్టాలు అందజేశారని దళితులు సోమవారం తాసిల్దార్ కార్యాల యంకు చేరుకుని ప్రజా వేదికలో తహసిల్దార్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. పట్టాలు ఇచ్చిన స్థలంలో ఇల్లు నిర్మించుకునే స్తోమతి లేదని ఇల్లు నిర్మించి ఇస్తామని గతంలో చెప్పి ఇవ్వలేదని వాపోయారు. తమకు ఇచ్చిన ప్లాట్లలోకి వెళ్లాలంటే వీధులు లేక,అక్కడ ఉండే వారే స్థలాలలోకి వెళుతుంటే మీకు దారి లేదు అని పలమార్లు అడ్డగించినట్లు ఆవేదన చెందారు. దీంతో కాస్త ఆ స్థలాలు ఆక్రమణ చెరకు చేరుకుంటున్నాయి. దళిత కుటుంబాలపై దయవుంచి పట్టాలు ఇచ్చిన ఇళ్ల స్థలాలలో మౌలిక సదుపాయాలను కల్పించి, దారి ఏర్పాటు చేయాలని తహసిల్దార్ ముందు మొరపెట్టుకున్నారు. అనంతరం తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లారపు విజయ్ కుమార్, చాట్ల శ్రీధర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీజేపీ మండల నూతన కమిటీ ఎన్నిక

నెల్లూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త–వైద్యం : నెల్లూరు రూరల్ బీవీనగర్ మండల బీజేపీ పార్టీ ఆఫీసులో భారతీయ జనతా పార్టీ బీవీనగర్ మండల అధికారుల కమిటీని (20,21,22,23,24 డివిజన్లు) మండలాధ్యక్షుడు గుంజి శ్రీనివాసులు, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి యరబోలు రాజేష్ ప్రకటించడం రిగింది. ప్రధాన కార్యదర్శులు 2, ఉపాధ్యక్షులు 6, కార్యదర్శులు 6, ట్రెజరర్ 1 మండలంలో బాధ్యతలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా డివిజన్‌లలో ప్రజలకు అందుబాటులో ఉంటూ కేంద్ర పథకాలను రాష్ట్ర పథకాలను ప్రజలకి వివరించి ఆ పథకాలు ప్రజలకి చేరే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తద్వారా పార్టీ బలపడేందుకు అవకాశం ఉంటుందని, అలాగే మండలంలో అన్ని మోర్చా కమిటీలు అన్ని వర్గాల ప్రజలతో యువతతో మహిళలతో కమిటీలు వేయాలని తెలిజేయడం జరిగింది. పై కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకులు బసిరెడ్డి, విజయకుమార్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోసూరు బాలయ్య గౌడ్, సీనియర్ బీజేపీ నాయకులు గెట్టిబోయిన పెద్ద రోశయ్య, దేవిరెడ్డి హరిచంద్రరెడ్డి, సర్వేపల్లి రఘురాంబాబు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి నక్కా సత్యనారాయణ, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు శానం పూడి సుధాకర్, ఇగుటూరి ఆదిశేషయ్య, కంటే శ్రీకాంత్‌బాబు, కట్టా సాయి, సాయి సిద్దేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

గండిపాలెం బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో వ్యాధుల పట్ల అవగాహన



ఉదయగిరి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం గురుకుల పాఠశాల నందు సోమవారం వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సీజనల్ వ్యాధులైన చిన్న అమ్మవారు, ఆటలమ్మ, టైఫా యిడ్, జాండీస్, అసంక్రమణ వ్యాధులైన క్యాన్సర్ డయాబెటిక్ హైపర్ టెన్షన్, స్ట్రోక్ తదితర వ్యాధులకుతీసుకోవాల్సిన జాగ్రత్త గురించి అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ చేతులను తరచూ శుభ్రం చేసుకుంటూ వేడి ఆహార పదార్థాలను శుభ్రమైన తాగునీరును తీసుకోవాలని తెలియజేశారు. వేసవి కాలం ప్రారంభం అవుతున్నందున స్మాల్ ఫాక్స్ వ్యాధి లక్షణాలు గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. విద్యాలయాల్లో పొగాకు ఉత్పత్తులు సేవించరాదని, ఆ విధంగా సేవించిన సో క్యాన్సర్ దీర్ఘకాలిక వ్యాధులు ప్రభులుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయరాజ్, ఆరోగ్య పర్యవేక్షకుడు చెన్నయ్య, ఎంఎల్‌హెచ్‌పీ మెర్సీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శివరాత్రి కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు

ఉదయగిరి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉదయగిరి ఆర్టీసీ డిపో నుండి ఈనెల 26న మహాశివరాత్రి పర్వదినాల సందర్భంగా ఉదయగిరి ఆర్టీసీ డిపో నుండి వివిధ శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ఉదయగిరి నుండి సిద్దేశ్వరం ఏడు బస్సులు భైరవ కోనకు 7 బస్సులు, కోయిలంపాడుకు 3 బస్సులు అలాగే సీతారంపురం నుండి సిద్దేశ్వరం 2 బస్సులు భైరవకోనకు రెండుబస్సులు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అదనపు బస్సులను నడిపేందుకు సిద్ధంగా ఉన్నామని ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పి..ఫోర్ సర్వేకు ప్రజలు సహకరించాలి

ఉదయగిరి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త : ఉదయగిరి మండల పరిధిలోని 12 సచివాలయాల సిబ్బంది గ్రామాలలో నిర్వహిస్తున్న పి... ఫోర్ సర్వేకు ప్రజలు సహకరించాలని ఎంపీడీఓ అప్పాజీ కోరారు. మండలంలోని 10, 206 గృహాలు ఉండగా ఇప్పటికి 6,253 గృహాలను సర్వే నిర్వహించామన్నారు. ఈ సర్వేను మంగళవారం సాయంత్రానికి పూర్తి చేయాలన్నారు. సర్వే బృందం ఖచ్చితంగా అయినా సమాచారాన్ని సేకరించాలన్నారు.

మకరతోరణాలు వితరణ

బిట్రగుంట,ఫిబ్రవరి24,ప్రభాతవార్తఃబోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతిలోని రామస్వామిపాళెం శ్రీజ్ఞానప్రసూనాంబ రామలింగేశ్వరస్వామి దేవస్తానంలో శ్రీసుబ్రమణ్యేశ్వరస్వామికి 25వలే రూపాయల విలువచేసే మకరతోరణాలను గోపిశెట్టి ఆదిశేషయ్య జ్ఞాపకార్థంగ వారి కుటుంబసభ్యులైన గోపిశెట్టి వేణుగోపాల్ పద్మావతి దంపతులు వితరణగ అందజేశారని ఆలయ వ్యవస్తాపక అధ్యక్షుడు బత్తల రవిచంద్ర తెలిపాడు.మూడురోజులపాటు నిర్వహించే శివరాత్రి ఉత్సవాలు సోమవారం ప్రారంభమైనాయని తొలిరోజు ఉభయకర్తలుగ అమరబచ్చు చారిటబుల్‌ట్రస్టి బచ్చు కృష్ణకుమార్,సంద్యా దంపతులు వ్యవహరించినట్లు ఆయన తెలిపారు.మూడురోజులపాటు జరిగే ఈఉత్సవాలలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులుకావాలని కోరారు.

సేవాతత్పరుడుపై బురదచల్లే ప్రయత్నం క్షమించరానిది: వంటేరు

జలదంకి,ఫిబ్రవరి24,ప్రభాతవార్తః కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్‌ద్వార అనేక సేవాకార్యక్రమాలు చేసి వేనోళ్ళ కొనియాడబడి ఉదయగిరి శాసన సభ్యుడిగ ప్రజాసేవలో తరిస్తున్న కాకర్ల సురేష్‌పై అవినీతి ఆరోపణలు చేయడం క్షమించరానిదని కావలి మాజి శాసనసభ్యుడు వంటేరు వేణుగోపాలరెడ్డి అన్నారు.జలదంకి మండలం బ్రాహ్మణక్రాక పార్టీ కార్యాలయంలో సోమవారం విలేఖర్ల సమావేశం ఏర్పాటుచేసి కాకర్లపై వస్తున్న ఆరోపణలపై వంటేరు తీవ్రంగ స్పందించాడు.ఇలాంటివి దురదృష్టకరమని కొట్టిపారేశాడు. మేకపాటివారు ఏనాడు కాకికూడ బిక్షమేయరని అలాంటి వారు ఎంఎల్ఎ కాకర్లపై పనికట్టుకొని మాట్లాడడం శోచనీయమని మండిపడ్డారు.ఉదయగిరి నియోజకవర్గంలో ఎక్కడో ఏదో జరిగితే అది ఎంఎల్ఎకు ఆపాదించడం సమంజసం కాదని అన్నారు.ప్రజాసేవకై రాజకీయాలలోకి వచ్చిన వారిలో ముందువరుసలో వున్నవారు నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్, కావలి ఎంఎల్ఎ దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డిలని వంటేరు కీర్తించాడు.ప్రతిపక్షాల కొంగుచాటునవున్న కొన్ని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియావారు చేస్తున్న దృష్ప్రచారంలో బాగమే ఈనిరాధార ఆరోపణలని ఆయన పేర్కొన్నారు.వైసిపి నాయకులు గత ఐదేళ్ళలో ఎన్నడులేని విదంగ మైనింగ్,మద్యం,ఇసుక దందాలుచేసి అదే బ్రమల్లో బ్రతుకుతు అదికారం దూరమయ్యేసరికి మతి బ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవచేశాడు. ప్రజలు వైసిపికి వారికి బుద్ధిచెప్పినా వారిలో మార్పు రాలేదని అన్నారు.నిరాధార ఆరోపణలు చేస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తన జీవితంలో ఎంఎల్ఎ కాలేరని జోష్యం చెప్పారు.మీరు మీకుమారుడు వ్యాపారాలు చేసుకోవాలేతప్ప రాజకీయాలలో రాణించలేరని దెప్పిపొడిచాడు.చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు.తెలుగుదేశంపార్టీకి కార్యకర్తలు కొండంత అండని పార్టీ సభ్యత్వాలు స్వచ్ఛందంగ చేసుకుంటున్నారని ఎవరిమీద ఆదారపడవలసిన అవసరం లేదని వివరించాడు. నియోజక వర్గంలో 95వేల సభ్యత్వాలు చేసి రికార్డు సృష్టించిన ఎంఎల్ఎ కాకర్ల సురేష్ చరిష్మాగల నాయకుడని కొనియాడారు. మచ్చలేని కాకర్లపై ఎవరైన పనికట్టుకొని అసత్య ఆరోపణలకు దిగితే వెంటనే మండల నాయకులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చాడు.ఈసమావేశంలో మండల కన్వీనర్ పులిగుంట మధుమో హన్‌రెడ్డి,తల్లపనేని మధునాయుడు,దగ్గుమాటి మాల్యాద్రిరెడ్డి,మునగాల తిరుమలరెడ్డి, దశరథరా మానాయుడు, రామకృష్ణారెడ్డి ,కొర్రపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనముతోనే విద్యార్థులకు బంగారు భవిత

జలదంకి,ఫిబ్రవరి24,ప్రభాతవార్తఃనిత్యం పుస్తక పఠనంతోనే విద్యార్థులకు బంగారు భవిషత్ వుంటుందని కావలి జవహర్‌భారతి కళాశాల విశ్రాంత అద్యాపకుడు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు .శ్రీశ్రీ విద్యార్థి పౌండేషన్ ఆద్వర్యంలో సోమ వారం జలదంకి జిల్లాపరిషత్ ఉన్నత పాఠ శాల పదవతరగతి విద్యార్థినీ,విద్యార్థులకు ప్యాడ్ లు, పెన్నులు,ప్లేట్లు పంపిణి కార్యక్రమం జరిగిం ది.ఈసందర్భంగ పౌండేషన్ వ్యవస్తాపక అధ్యక్షు డు గుడిమెట్ల శ్రీనివాసులు అద్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.దీనికి ముఖ్యఅతిదిగ విచ్చేసిన కృష్ణప్రసాద్ శ్రీశ్రీపౌండేషన్‌వారి సేవాతత్ప రతనుగూ ర్చికొనియాడారు.ముఖ్యంగ విద్యాపరమైన సహాయ సహకారాలు అందించడం మెచ్చుకోదగ్గదని శ్లాఘించారు. శ్రీనివాసులు కుమారుడు శ్రీశ్రీ విద్యార్థి దశలో దురదృష్టవశాత్తు మృతిచెందడం బాదాకరమనిఆబాలుడి పేరుపై ట్రస్ట్ ఏర్పాటుచేసి మంచి పనులకు శ్రీకారంచుట్టడం మంచిపరిణామమని అన్నారు. ట్రస్ట్ ఉపాధ్యక్షుడు దార్ల లెనిన్‌బాబు,ఎలహాదారుడు గుడిమెట్ల చిరంజీవిపాఠశాల ప్రధానోపాద్యాయుడు మాల్యాద్రి,విశ్రాంత అద్యాపకుడు శ్రీని వాసులు, హ్యూమన్‌రైట్స్ జిల్లా అద్యక్షుడు కాంతారావు,హిస్టరి అద్యాపకుడు మల్లికార్జున,డాక్టర్ సాంబయ్య, యుఎస్‌యు అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకటాచలం,అద్యాపకుడు గుడిమెట్ల రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

సామాజిక భద్రత పెన్స్‌న్లు కొత్తవి మంజూరుచేయండి

బిట్రగుంట,ఫిబ్రవరి24,ప్రభాతవార్తఃబోగోలు మండలంలో అర్హులైన వారికి కొత్తగ సామాజిక భద్రత పెన్సన్లు మంజూరుచేయాలని మండల తహసిల్‌దార్ మలిశెట్టి సురేష్‌కుమార్‌కు సోమ వారం ప్రజావిజ్ఞప్తిదినం సందర్భంగ మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘుయాదవ్ వినతిపత్రాన్ని సమర్పించారు.గత 15నెలలుగ కొత్తగ అర్హులైన వితంతువులు, వికలాంగులు, వృద్ధులు పెన్సన్లకోసం పడిగాపులు కాస్తున్నారని వారిని ఆదుకునే విదంగ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఎంపిపి మేకల సుజాత,జట్‌పిటిసి మద్దిబోయిన కీర్తన,ఉపాధ్యక్షురాలు మద్దిబోయిన పద్మ,పార్టీ సీనియర్‌నేతలు పర్రి అంకులయ్య,జల్లా అదికారప్రతినిది మేకల శ్రీనివాసులు,నియోజకవర్గం ఎస్‌సిసెల్ అధ్యక్షుడు కళ్యాణ్‌కుమార్,ఎంపిటిసి ఎకె సుందర్‌రాజ్,కోఆప్షన్ మెంబర్ నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

కోటేశ్వరస్వామి ఆలయాన్ని పరిశీలించిన సంగం సిఐ వేమారెడ్డి

చేజర్ల ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : చేజర్ల మండలంలోని కోటి తీర్థం గ్రామంలో శివరాత్రి ఉత్సవాల సందర్భంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసున్నట్లు సంగం సిఐ వేమారెడ్డి తెలిపారు. ఈనెల 25 నుండి కోటేశ్వరస్వామి వారి ఆలయ ంలో జరగనున్న శివరాత్రి మహోత్సవ ఏర్పాట్లను ఆయన సోమవారం పరిశీలించారు. వారం రోజులు పాటు జరిగే ఈ ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని

జయంతి సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం

కావలిరూరల్, ఫిబ్రవరి24 ప్రభాతవార్త : తమిళనాడు ప్రజల ఆరాధ్యదైవం, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ జయలలిత 77వ జయంతి సందర్భంగా సోమవారం 17వ వార్డు కౌన్సిలర్ ఆర్.జయశంకర్, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా కలిగిరి మండలం ఎరుకుల రెడ్డిపాలెం తెలుగుదేశంపార్టీ నాయకులు షేక్. ఖాజామస్తాన్, న్యాయవాది సి.కుమారన్, అన్నాడిఎంకె నాయకులు శ్రీధర్‌ల ఆధ్వర్యంలో చెన్నై 17వ వార్డులోని వడబరంబాకం, చిన్నతోపు తియ్యంబాకం ప్రాంతాలలోని 800ల మంది నిరుపేదలకు, వృద్ధులకు, వికలాంగులకు భారీఅన్నదానకార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం స్వర్గీయ జయలలిత సేవలను కొనియాడారు.

నర్సింగ్‌వృత్తి ఎంతో పవిత్రమైనది ఓర్పు సహనంతో పనిచేయాలి

కావలిరూరల్, ఫిబ్రవరి24 ప్రభాతవార్త : నర్సింగ్‌వృత్తి ఎంతో పవిత్రమైనదని ఈ వృత్తిలో రాణించేవారు ఎంతో ఓర్పు, సహనంతో పనిచేయాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలియచేశారు. కావలి సమీపంలోని జమ్మలపాలెం దగ్గరగల శ్రీసాయి నర్సింగ్ కళాశాలనందు కళాశాల కరస్పాండెంట్ గోసల దశరధరామిరెడ్డి ఆధ్వర్యంలో ల్యాంప్‌లైటింగ్ ఓట్, గ్రాడియేషన్ శర్మని కార్యక్రమం ఆదివారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిపాల్గొని నర్సింగ్ పితామహురాలు నైటింగేల్ చిత్రపటానికి నర్సింగ్ విద్యార్థినులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం నర్సింగ్‌కోర్సులు పూర్తిచేసుకున్న విద్యార్థినులకు ధృవీకరణ పత్రాలను అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడారు. ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే దేనినైనా సాధించవచ్చునని, అన్ని వృత్తులలో కన్నా అత్యంత కష్టమైన వృత్తి నర్సింగ్ వృత్తిఅని నర్సులు చేసే సేవలు వెలకట్టలేనివని తెలియచేశారు. కనిపించే దేవుళ్లు తల్లిదండ్రులైతే, ప్రాణాలను కాపాడే దేవుళ్లు డాక్టర్లు, నర్సులు అన్నారు. తమ పిల్లల ప్రయోజకులు అయినపుడే తల్లిదండ్రుల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. నర్సింగ్‌కోర్సు పూర్తిచేసుకున్న అందరూ రోగులను ప్రేమించి నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. ఈ వృత్తిలో ఎంత కష్టం వచ్చినా తప్పటడుగులు వేయకుండా ముందుకు వెళ్లాలన్నారు. నాకు నర్సింగ్ వృత్తి ఎంతో ఇష్టమైన వృత్తి అని ఈ వృత్తిలో ఉన్నవారికి నా పూర్తి సహాయసహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియచేశారు. నర్సింగ్ కోర్సును పూర్తిచేసుకున్న ప్రతి విద్యార్థినికి అభినందనలు తెలిపారు. అనంతరం కళాశాల యాజమాన్యం ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిని దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. నర్సింగ్ విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాలినిదేవి హాస్పిటల్ బాధ్యులు డాక్టర్ మాలినిదేవి, ఏరియా వైద్యశాల స్టాఫ్ నారాయణమ్మ, ప్రముఖ హోమియో వైద్యులు వింత కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ సురే మదన్‌మోహన్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

బిసిల సంక్షేమం టిటిపి తోనే సాధ్యం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా

బుచ్చి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : బడుగు ,బలహీన వర్గాల స్వయం ఉపాధీ కోసం సబ్సిడి రుణాలు అందజేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కిందని బుచ్చి నగర పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ ప్రశంసించారు.సోమవారం నగర పంచాయితీ కార్యాలయంలో బుచ్చిరెడ్డి పాళెం పట్టణ పరిధిలో బిసి రుణాల కోసం ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను బ్యాంకర్లు ఇంటర్యూ నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సుప్రజా మురళీ మాట్లాడుతు బ్యాంకర్ల సహకారంతో బిసి కార్పోరేషన్ అందిస్తున్న సబ్సిడి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు రావాలని కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు. రుణాలకోసం అభ్యర్థులు సబ్మిట్ చేసే ప్రాజక్టురిపోర్టుతో బ్యాంకర్లు సంతృప్తి చెందక కొందరికి లోన్స్ రాకపోతే నిరుత్సాహపడొద్దని ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఈరుణాలు విడుదల చేస్తుందని రాని వారు మరోసారి ప్రయత్నం చేయాలని సూచించారు. బిసిలకు అండగా నిలుస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మేల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ కమీషనర్ డి.బాలకృష్ణ,మెప్మా మరియు మున్సిఫల్ సిబ్బంది ఉన్నారు.

జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన ఆనం విజయకుమార్ రెడ్డి

నెల్లూరు కలెక్టరేట్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : నెల్లూరు జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని తిక్కన ప్రాంగణంలో నిర్వహిస్తున్న ,ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ కు ఆమంచర్ల గ్రామస్తులతో కలిసి వినతి పత్రం అందజేసిన నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆనం విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ 2024 సంవత్సరం మార్చి నెలలో అప్పటి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆమంచర్ల గ్రామ పర్యటనలో భాగంగా బిరుదోలు రమణమ్మ, 22 మంది, మొత్తం 23 యస్.సి కులమునకు చెందిన లబ్దిదారులకు సర్వే నెం. 223సి లోని షుమారు ఎ 100 సెంట్ల స్థలము ఒక్కొకరికి 9 అంకణముల చొప్పున నివేశ స్థల ఆదీన ధృవీకరణ పత్రములు అందచేసియున్నారు. దీని ప్రకారము సర్వేయరు మరియు వి.ఆర్.ఓ వారికి భూమి హద్దులు చూపి రోడ్లు, మౌళిక వసతులు అప్పడే కల్పించారు. ఆమంచర్ల గ్రామానికి చెంది నటిడిపి నాయకులు ఎ 100 సెంట్లును వారి భూమిని ఆక్రమించుకొని హద్దు రాళ్ళును మరియు హద్దులు చూపిన రోడ్లను ధ్వంసం చేసి, దౌర్జన్యంగా కొట్టుటకు వచ్చి సదరు నివేశ స్థలమును ఆక్రమించుకొని భయభ్రాంతులకు గురి చేసినారు. కావున, కలెక్టర్ ఆమంచర్ల గ్రామ యస్.సి. కులముకు చెందిన 23 మంది నిరుపేదల నివేశ స్థల ఆధీన భూమిని వారికి ఇప్పించి వారికి న్యాయం చేయవలసినదిగా, జరిగిన విషయములపై ఖిదీవీ తో విచారణ జరపవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆమంచర్ల బిట్ 2 ఎంపీటీసీ సభ్యులు సురేందర్ రెడ్డి, నారాయణరెడ్డి, నెల్లూరు రూరల్ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, శివాజీ, దశయ్య, సింహాద్రి, గ్రామస్తులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో విద్యార్థుల చేత వెట్టిచాకిరి

ఉదయగిరి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : ఉదయగిరి మండలం గండిపాలెం గ్రామంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థుల చేత వెట్టి చాకిరి చేస్తున్న స్కూల్ యాజమాన్యం శనివారం రాత్రి శిథిలావస్థలో ఉన్న భోజన శాలలో పడుకొని ఆదివారం ఉదయం 3గంటలకు లేచి 1300 చపాతీలు చేయాలని హుకుం జారీ చేసిన గురుకుల పాఠశాల యాజమాన్యం ప్రతి వారం 45 కిలోల గోదుమ పిండిని చపాతీలకు తయారు చేస్తున్నామని చేతులు నొప్పి పుడుతున్నాయని ఇక్కడ జరిగే విషయాలు తల్లిదండ్రులకు చెబితే కొడతారని భయపడి చెప్పడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ క్రమశిక్షణ పేరుతో నరకం చూపిస్తున్నారని, మమ్మల్ని చూడటానికి వచ్చిన తల్లిదండ్రులను సైతం గౌరవం లేకుండా మాట్లాడుతుండటం చాలా బాధగా ఉందని అంటున్నారు. గురుకుల పాఠశాల నుండి ఈ మధ్య కాలంలో కొంత మంది పిల్లలు పారిపోవడం చర్చనీయాంశమైంది. కమీషన్లకు కక్కుర్తి పడి నాణ్యత లేని భోజనం అందిస్తున్నారని గోదుమ పిండి కొంటే ఉచితంగా వచ్చే ఉప్పును సైతం నగదును మార్చుకొని తీసుకుంటున్నారని కొంత మంది అక్కడున్న సిబ్బంది తెలిపారు. ఎక్కువ శాతం నీళ్ల కలిపిన పాలు అందిస్తున్నాని, లెక్కలలో మాత్రం అన్ని కరెక్ట్‌గా దొరుకుతున్నట్లు రికార్డులనమోదు చేస్తున్నారని తోటి సిబ్బంది ఆరోపణ. ఇప్పటికైనా గురుకుల పాఠశాలలో జరుగుతున్న అరాచకాలను అధికారులు గుర్తించి సంబంధిత అధికారుల మీద చర్యలు చేపట్టకపోతే విద్యార్థుల జీవితాలతో పాటు రాబోయే కాలంలో స్కూల్ కనుమరుగయ్యే ప్రమాదం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. సుధీర ప్రాంతాల నుండి చదువు నిమిత్తం ఎన్నో కష్టాలకు ఓర్చి కన్న బిడ్డలను తమకు దూరంగా గురుకుల పాఠశాలలో ఉంచితే తమ పిల్లల చేత ఇలాంటి వెట్టిచాకిరి చేయించడం అన్యాయమని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.

ఊటుకూరు సచివాలయం పరిశీలన

సైదాపురం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త మండల పరిధిలోని ఊటుకూరు గ్రామంలో సచివాలయాన్ని ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా హాజరు పట్టికలను, పలు రికార్డులను తనిఖీ చేశారు. సచివాలయం పరిధిలో క్షేత్ర స్థాయిలో జరిగే సర్వేల విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సచివాలయ సిబ్బంది ఉన్నారు.

వైభవంగా సూర్యప్రభవాహనం

బుచ్చి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి సూర్యప్రభవాహనంపైన స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా తన్నీరు లక్ష్మీప్రసాదరావు, రూపకళ ,కుటుంబసభ్యులు, తన్నీరు పెంచల దీపక్ పవన్ లక్ష్మీ,లాస్యప్రియ వ్యవహరించారు.కార్యక్రమాలను ఆలయ కమీటి వారు పర్యవేక్షించారు.

లోక్‌అదాలత్ తీర్పు అప్పీలులేని అంతిమతీర్పు సీనియర్ సివిల్‌జడ్జి ఎం.శోభ

కావలి, ఫిబ్రవరి24 ప్రభాతవార్త : లోక్‌అదాలత్ తీర్పు అప్పీలులేని అంతిమతీర్పు అని, ఈ లోక్‌అదాలత్‌లో రాజీపడి ఇరువురు సంతోషంగా ఉండవచ్చునని కావలి సీనియర్ సివిల్‌జడ్జి ఎం.శోభ తెలిపారు. కావలి అడ్వకేట్స్ బార్‌అసోసియేషన్ హాల్‌లో సోమవారం జరిగిన సమావేశంలో న్యాయమూర్తి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. మార్చి 8వ తేది జరుగుతున్న జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని న్యాయవాదులను కోరారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు ఖర్చు, కాలయాపనలేని అంతిమతీర్పును పొందవచ్చునన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ జి.విక్రమ్‌సిన్హా, స్పెషల్ మేజిస్ట్రేట్ వై.పరశురామ్, ఎపిపి మృదుల, బార్‌అసోసియేషన్ అధ్యక్షులు కాటా సురేంద్రరెడ్డి, కార్యదర్శి ఎం.జయప్రకాష్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8) ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా శాఖ ఘనంగా నిర్వహించనున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆనంద్ సోమవారం ఆవిష్కరించారు. కలెక్టరేట్ ఆవరణంలోని తిక్కన ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో విద్యారమ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా శాఖ ప్రతినిధులు మన్నేపల్లి పెంచలరావు, లక్కాకుల పెంచలయ్య, నవోదయ, పులి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా 80 ఫిర్యాదులు

నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కార వేదిక అందుకున్న ఫిర్యాదుల పట్ల విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తామని నెల్లూరు జిల్లా యస్.పి. జి. కృష్ణ కాంత్ స్పష్టం చేశారు. సోమవారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా యస్.పి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 80 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ సౌజన్య , మహిళా స్టేషన్ డిఎస్పి రామారావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్‌బి 1 సిఐ వెంకటేశ్వరరావు, ఎస్‌బి 2 శ్రీనివాసరెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

దగదర్తి తహశీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్‌డే

దగదర్తి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : దగదర్తి మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగినటు వంటి గ్రీవెన్స్‌డే కు ఆయా సమస్యలపై అర్జీదారులు హాజరయ్యారు. అర్జీదారులకు భరోసాగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బనాయుడు కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలపై అధికారులతో మాట్లాడటం జరిగింది. ముఖ్యంగా దగదర్తి మండలంలోని చెన్నూరు, దుండిగం, దామవరం, తిరువీధిపాడు పంచాయతీల నుండి వచ్చిన అర్జీదారుల పొలాల సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు చెప్పారు. వచ్చిన అర్జీదారులకు భోజన వసతి కల్పించారు. గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు మాట్లాడుతూ మా సమస్యలు దగ్గరుండి పరిష్కరించడమే కాకుండా వచ్చిన వారికి అన్నం పెట్టి పంపడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు.

ఘనంగా నారాయణ విద్యాసంస్థల స్పోర్ట్స్‌మీట్

నెల్లూరు,ఫిబ్రవరి24 ప్రభాతవార్త-విద్య : నగరంలోని స్థానిక ధనలక్ష్మీపురంలోని రెసిడెన్షియల్ పాఠశాల స్పోర్ట్స్ మీట్-2025ను సోమవారం ఘనంగా ప్రారం భించారు.ఈ వేడకల్లో నారాయణ మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ బసిరెడ్డి హరిప్ర సాద్‌రెడ్డి , నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డిలు ముఖ్యఅతిధులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి పోటీలను లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు చదువుతోపాటూ విద్యార్థులు అన్నీ రంగాల్లో రాణించాలన్నారు. ఇటువంటి క్రీడా పోటీల నిర్వహణలో విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి ఏర్పడుతుందన్నారు. అరోగ్యకరమైన సమాజానికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను కూడా క్రీడలు వెలికితీస్తాయని, ఓడిన వారు రెట్టించిన ఉత్సాహంతో తిరిగి ప్రయత్నించాలని సూచించారు. విద్యార్థులను అన్నీ రంగాల్లో రాణించే విదంగా ప్రోత్సహిస్తున్నతమ విద్యాసంస్థల డైరెకర్లు పొంగూరు శరణి, సిందూరాలు అభినందనీయులని కొనియాడారు. తోలుత విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్‌ను నిర్వహించి గౌవర వందనం చేశారు.అనంతరం క్రీడాజ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని విశేషంగా ఆటక్టుకున్నాయి. అనంతరం పోటీలను నిర్వహించి ఉత్తమంగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏజిఎం శ్రీనివాసులురెడ్డి, ప్రిన్సిపాల్ నాగమణి, విష్ణు, మధు,ఆర్‌అండ్‌డి ఫిజా, కోఆర్డి నేటర్లు రాఘవేంద్రరావు, రాజేష్, పిఈటీలు, అద్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రైనీ డిఎస్పీగా శివప్రియ బాధ్యతలు స్వీకరణ

కోవూరుఫిబ్రవరి 24 ప్రభాతవార్త : కోవూరు పోలీస్ స్టేషన్ లో ట్రైనీ డీఎస్పీగా శివప్రియ సోమవారం బాధ్యతలు స్వీకరించారు రెండు నెలపాటు ఈ స్టేషన్లో ఆమె విధులు నిర్వహిస్తారని ఈ సందర్భంగా ఎస్సై రంగనాథ్ గౌడ్ తెలిపారు

సోమిరెడ్డి అవినీతికి ఇవిగో ఆధారాలు - కాకాణి

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సోమిరెడ్డి అవినీతిని సాక్ష్యాధారాలతో సహా మీడియాకు వివరించిన మాజీ మంత్రి మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రకృతి వనరులు దోపిడీకి గురవుతున్నాయి అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో రూ.100 కోట్ల మేర ఇసుక దోపిడీకి సోమిరెడ్డి స్కెచ్ వేశారని ఆరోపించా... ఇవిగో ఆధారాలు ఇటీవల జిల్లా మైనింగ్ అధికారి విరువూరు వద్ద అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీ...టిప్పర్‌లను పట్టుకున్నారు. విరువూరు రీచ్ కు అనుమతి లేకపోయినా ఇసుకను తవ్వుతున్నారు. వాహనాలను పట్టుకున్న అధికారిని సోమిరెడ్డి బెదిరించారు. రీచ్‌లో ఇసుకను తీసుకెళ్లే దారులను తెగ్గొట్టారు. టిడిపి నేతలు సూచించిన దారుల్లోనే వెళ్లాలని చెబుతున్నారు. సోమిరెడ్డి ఇష్టానుసారంగా సర్వేపల్లిలో సహజ సంపదను దోపిడీ చేస్తున్నారని తెలిపారు. అధికారులను బెదిరించి మరీ సోమిరెడ్డి దోచుకుంటున్నారు. ఇరిగేషన్ కాలువలలో పూడికలు తీయకుండానే బిల్లులు చేసుకున్నారు. దీనివల్ల నీరు చివరకు చేరక రైతులు ఇబ్బంది పడుతున్నారు. సర్వేపల్లిలో అనధికార బార్లను నిర్వహిస్తున్నారు. ఇసుక, మట్టి, ఇరిగేషన్ కాలువలు, గ్రావెల్, బూడిద లలో అక్రమాలతో పాటూ, అనధికారికంగా బెల్ట్ దుకాణాలు..బార్లను కొనసాగిస్తున్నాడు. సోమిరెడ్డి అవినీతి, అక్రమాలపై అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు అన్నారు. జిల్లాకు కలెక్టర్, ఎస్.పి.లు ఉన్నా లేనట్టుగా ఉంది.వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత అవినీతి..అధికారులపై చర్యలు తీసుకుంటాంఅని తెలిపారు.

ఎంపీ,ఎమ్మెల్యే సారధ్యంలో ఇస్తిమా విజయవంతం

కొడవలూరు(విడవలూరు), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: మండలంలోని చంద్రశేఖరపురం గ్రామంలో తబ్లిగ్ జమాత్ రాష్ట్రస్థాయి ఇస్తిమా శాంతి సభలు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహాయ సహకారంతో, టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ప్రోత్సాహంతో అత్యంత వైభవంగా జరిగినట్లు ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇస్తిమా కార్యక్రమంలో సుమారు లక్ష యాభై వేల మంది ముస్లిం సోదరులు శాంతి సభలకు రావడం వారికి కావలసిన మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో అందించాం, అదే విధంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు ఇస్తిమా పండుగ వేడుకలో గట్టి బందోబస్తు, ఎలాంటి అవంచక సంఘటన జరగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు. ఇస్తిమా శాంతి సభ ను ప్రభుత్వ కార్యక్రమంగా ప్రభుత్వం గుర్తించి అన్ని సౌకర్యాలను కల్పించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అన్ని శాఖల అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారావు, జాకీర్ షరీఫ్, ఇంతియాజ్, షబ్బీర్, జమీర్, జహంగీర్, స్థానిక టిడిపి నాయకులు సతీష్, నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

పుట్టుక గురించి మాట్లాడితే నాలుక కోస్తా

కొడవలూరు(విడవలూరు), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : నార్త్ రాజుపాలెం లో గ్రీన్ వ్యాలీ పేరుతో 137 మంది పేద మధ్యతరగతి కుటుంబాలను మోసం చేయడమే కాక దొంగ షెడ్యూల్ ను సృష్టించి ఎమ్మెల్యే, ఎంపీలకు రిజిస్ట్రేషన్ చేసి ఎమ్మెల్యే ని తప్పుదారి పట్టిస్తున్నారని తెలపడం తప్పని నెల్లూరు మాజీ డిసిఎంఎస్ చైర్మన్, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతిరావు పేర్కొన్నారు. రాజుపాలెంలోని విసిఆర్ అతిథ గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజుపాలెం గ్రామంలో 12 ఎకరాల 42 సెంట్లులో ఎటువంటి పంచాయితీ రెగ్యులేషన్ ఫీజు చెల్లించకుండా డిటిసిపి అప్రూవల్ లేకుండా అన్నమయ్య లేఔట్ ఫ్లాట్లను ఒకే సర్వే నంబర్‌తో పేద ప్రజలతో పాటు ఎమ్మెల్యేను మోసం చేసిన వ్యక్తి యుగంధర్ రెడ్డి అని ఆరోపించారు. తప్పులను బయటకు తీసుకువచ్చి ఎమ్మెల్యేకు తెలియజేస్తున్నాం. మీ దగ్గర ఆధారాలు ఉంటే తెలియపరచండి అంతేగాని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే వినడానికి భయపడడానికి నేనేమన్నా తోలు తుపాకీ కాదు నాటు తుపాకీని యోగానందన్ రెడ్డి మాట జారితే నాలుక కోస్తా ఖబర్దార్. ప్రజా సేవకుడిలా పనిచేస్తున్నా కాంట్రాక్ట్ పనులు చేసి ప్రజల ముందుకు రావడమే కాక సొంత గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో కూడా సుమారు కోటి రూపాయలు సొంత డబ్బులతో మహనీయుల విగ్రహాలను, దేవాలయాల్లో అవసరమయ్యే గదులను విగ్రహాలను ఏర్పాటు చేశాను. మీలో ఎవరైనా సొంత డబ్బులు ఖర్చుపెట్టి అభివృద్ధి చేసిన దాఖలాలు ఉన్నాయా ఉంటే చూపించండి. రాజుపాలెం సెంటర్లో ఆటోల దగ్గర నుండి బెల్ట్ షాపులు వరకు దండకాలు చేసేది మీరు కదా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం తప్పిదాలు చేసి అప్పుల పాలు చేసినారని ప్రజలను నమ్మించి గెలిచి మోసం చేసి రాష్ట్ర ప్రజలను మోసం చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం బిడ్డలు చదువుకోవాలని అమ్మ ఒడి, అమ్మకు వందనం, రైతులకు రైతు భరోసా, చేయూత, వివిధ పథకాలకు స్విచ్ నొక్కగానే నేరుగా తల్లుల అకౌంట్ లోకి జమ అయ్యేది ఇప్పుడు ఎక్కడని విమర్శించారు. ఇటీవల బీసీ కార్పొరేషన్ ద్వారా లోన్లు మంజూరు అయితే వాటిలో జనసేనకు చెప్పిన వారికి కొన్ని బిజెపి చెప్పినవారికి మరికొన్ని టిక్కులు పెట్టుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాలి జ్యోతి, సర్పంచ్ బొచ్చు సుప్రియ, కొండ శ్రీనివాసులు రెడ్డి, మాణిక్యరావు, తాటిపర్తి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీనేతాజీ పాఠశాలలో ఘనంగా మ్యాథ్స్,సైన్స్‌ఎక్స్‌పో-2025

**న